# వరద బాధితుడు



కథ

దీపా రవీంద్ర

**ఆ రోజు టీవీలో ఫ్లాష్ న్యూస్ చూసిన దగ్గర నుండీ టీవీకే అతుక్కుపోయాడు పద్మనాభం. కొన్ని గంటలకే అతని భయం నిజమయింది. ఒక్కసారి అతని పరిస్థితికి కోపం, దుఃఖం, అసహనం, నిస్సహాయత కలిగి చివరికి తన పట్ల తానే జాలిపడే స్థితికి చేరుకున్నాడు.**

అప్పుడే గతాన్ని పలకరించడానికి పక్క ఫ్లాట్ సుబ్రహ్మణ్యం వచ్చి దీన స్థితిలో టీవీ చూస్తోన్న పద్మనాభాన్ని చూసి, అతన్ని అంత బాధకు గురిచేసిన దృశ్యం ఏంటా అని చూస్తే న్యూస్ ఛానల్. నిజానికి అక్కడ వస్తోంది కూడా హృదయవిదారకమైన దృశ్యాలే. వాటిని, పద్మనాభాన్ని చూసిన అతనికి ఆశ్చర్యం కూడా కలిగింది. మగవాళ్లలో ఇంత సున్నిత మనస్కులు ఉంటారా అనిపించి "ఊరుకోండి పద్మనాభంగారు... ఎంత విపత్కర పరిస్థితులు వస్తే మాత్రం మీరు మరీ ఇలా చిన్నపిల్లాడిలా ఏడవడం అంత బాగా లేదు. గుండె దిటవు చేసుకోండి" అంటూ ఓదార్చబోయాడు సుబ్రహ్మణ్యం.

అప్పటిదాకా అతని రాకను గమనించని పద్మనాభం ఒక్కసారి తేరుకొని కన్నీళ్లు తుడుచుకొని, 'రండి కూర్చోండి' అని మాత్రం అనగలిగాడు.

కాసేపటికే సుబ్రహ్మణ్యమే మళ్లీ అన్నాడు "నిజంగా మీరు చాలా గ్రేట్ సార్.. తోటివాడు ఎటుపోయినా పట్టించుకోని ఈ రోజుల్లో ఎక్కడో వరదలొస్తే ఇక్కడ కూర్చుని మీరు బాధ పడుతున్నారంటే మీ అంత గొప్ప వాళ్లు, మానవతా మూర్తులు చాలా అరుదు సార్".

అప్పటికి కానీ సుబ్రహ్మణ్యం తనను ఎందుకంత పొగుడుతున్నాడో అర్థం కాలేదు పద్మనాభానికి.

"నేను ఏడుస్తున్నది అందుకు కాదు..." అని నోటి వరకూ వచ్చి చెప్పబోయిన పద్మనాభం అసలు విషయం తెలిస్తే మొహం మీదే తిడతాడో లేక అనవసరంగా అతని దృష్టిలో పెరిగిన తన ఇమేజ్ పేకమేడలా కూలిపోతుందనో నోరు తెరవలేకపోయాడు. ఇంతకీ పద్మనాభం అంతగా బాధ పడింది వరదల వలన జరిగిన నష్టం గురించి కాదు. ఈ వరదల వలన తనకు జరగబోయే నష్టం గురించి.

అనుకున్నంతా అయ్యింది. వారం రోజులు గడిచేసరికి ఎవరు తనను పలకరించకబోయినా ఏదో షాక్ కొట్టినవాడిలానో, నిద్దర్లో ఉలిక్కిపడి లేచినవాడిలానో బెదురుచూపులు చూడటం మొదలుపెట్టాడు పద్మనాభం. ఇంతకీ అతన్ని ఇంతలా భయాందోళనలకు గురిచేసిన సంఘటనల సమాహారాన్ని ఓసారి పరిశీలిద్దాం. వరదలు పెరిగే కొద్దీ పద్మనాభం బ్లడ్ ప్రెషర్ కూడా పెరగసాగింది.

చివరికి ఆఫీసులో ముందుగా తాను అనుకొన్నట్లు మొదటి 'బాంబు' పేలింది. వరదల నేపథ్యంలో సహాయం నిమిత్తం ప్రభుత్వ, ప్రైవేటు రంగాలన్నీ తమకు తోచిన సహాయం చేస్తున్న ఈ సందర్భంలో తమ కంపెనీ కూడా ఉద్యోగుల ఒక వారం జీతం విరాళంగా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అదేంటి సాధారణంగా ఒక రోజు జీతం ఇస్తుంటారు కదా మన కంపెనీ ఏంటి ఒక వారం జీతం అని ప్రకటించింది అన్నాడు కొలీగ్స్‌తో. అసలు ఒక నెల అనుకొన్నారుట ముందు. మరీ జనాలు గోల పెట్టేస్తారని కరుణించి ఒక వారానికి కుదించారని ఎవరో జవాబు. ఆ రోజు ఇంటికి వస్తూనే వాచ్‌మెన్ ఎదురొచ్చాడు ఏదో సర్క్యులర్ తీసుకొని. వరదల నేపథ్యంలో మన అపార్ట్‌మెంట్ వాళ్లంతా చందాలు వేసుకొని డబ్బు పంపిస్తున్నాం. మీ వాటా కింద మీరు ఎంత చదివించినా ఫర్లేదు వెయ్యో, రెండు వేలో... అంటూ ఇకిలించడంతో మండుకొచ్చింది పద్మనాభానికి.

"అసలు అపార్ట్‌మెంట్ తరఫున డిసైడ్ చేయడానికి వాళ్లెవరు, నేను నా ఆఫీసు తరఫున ఇప్పటికే ఇచ్చాను, ఇంక ఇక్కడేమీ ఇవ్వను" మొండిగా చెప్పాడు పద్మనాభం.

"అట్లంటే ఎట్లా సార్... అందరూ ఇచ్చి మీరొక్కరే ఇవ్వకపోతే ఇజ్జత్ పోదా సార్" మరోసారి వాడి పాచిపళ్లన్నీ కనబడేట్లు నవ్వాడు. వాడు రేపు మీ పరువును తీసేది నేనే కదా అన్నట్లు నర్మగర్భంగా.

"పోనీలెండీ ఎంతో కొంత ఇచ్చేయండి. మీకేం మీ దారిన మీరు పొద్దున ఆఫీస్‌కి వెళ్లి రాత్రికి వస్తారు. అప్పటిదాకా ఇరుగుపొరుగు మధ్య తలెత్తుకొని తిరగాల్సింది నేను. అందరూ మిమ్మల్నీ, మీకు చెప్పనందుకు నన్ను అనుకుంటే మనం ఎలా తలెత్తుకొంటాం ఈ అపార్ట్‌మెంట్లో?" అంటూ ఎంతో కొంత వదిలించేదాకా ఊరుకోలేదు పద్మనాభం భార్యామణి.


అంతేకాక ఆ రోజు ఇదే విషయంపై 'వరద బాధితుల సహాయార్థం' అంటూ మరో రెండు సార్లు 'బ్యాండు' పడింది అతనికి. ఒకటి అతని భార్య సౌభాగ్యం సభ్యత్వం తీసుకున్న మహిళామండలి తరఫున విరాళం ఇవ్వాలని, రెండు వాళ్ల ఏడేళ్ల బాబిగాడి స్కూల్లో టీచర్లు, పిల్లలు అంతా కలసి విరాళం పోగుజేసి ఇవ్వాలని స్కూలు యాజమాన్యం పెట్టిన రూలు వలన. తిట్టుకొంటూనో, ఏడ్చుకొంటూనో డబ్బు వదిలించుకున్న పద్మనాభానికి "ఇదేం చూశావ్... అసలు తడాఖా ఇప్పుడు చూడు" అని ఆ వీకెండ్ దిమ్మ తిరిగే సంఘటనలు ఎదురయ్యాయి.

ఆ రోజు శనివారం పొద్దునే పేపర్ చదువుతూ కూర్చున్న అతని దగ్గరికి జమాజట్టీలు లాగున్న కొంత మంది వచ్చారు. వారిని చూస్తేనే వారు ఏ రౌడీలో, గూండాలోలాగా ఉన్నారు. ప్రతివారి దగ్గర కొన్ని డబ్బాలు చుట్టూ తెల్లకాగితం అతికించి దాని మీద 'వరద సహాయం విరాళం' అని రాసుంది. వాళ్లని చూస్తుంటేనే అతనికి ముచ్చెమటలు పోస్తున్నాయి. ఇక వారితో వాదనకేం దిగగలడు?

అయినా లేని ధైర్యాన్ని తెచ్చుకొని ఏంటని అడిగాడు. "నమస్తే సాబ్ వరద సాయం. మీలాంటి వారు పట్టించుకోకపోతే అళ్లను ఎవరు పట్టించుకుంటారు?" అంటూ వాళ్లతో తెచ్చిన పెద్ద డబ్బాను ఆయన ముందుకు జరిపారు.

అంత భయంలోనూ అతని బుర్ర కాస్త పనిచేసి "ఏమన్నా పాత బట్టలు, పుస్తకాలు వేయమంటారా ఇందులో" అని అడిగాడు వాళ్ల దృష్టి మరల్చడానికి.

ఇంతలో వెనుకవరసలో ఉన్న వాడొకడు ముందుకొచ్చి "దిమాగ్ గిట్లా ఖరాబయ్యిందా... అవ్వేం చేసుకొంటాం మేం..." అని నాలుక్కరుచుకున్నాడు. "ఈ విరాళం మీ కోసం కాదు కదా వరద బాధితులకి కదా..



వారికి అలాంటి వైతే బాగా ఉపయోగముంటుంది కదా" అంటూ లాజిక్ లాగబోయాడు పద్మనాభం.

"సార్ అవ్వన్నీ అక్కడి దాకా చేర్చాలంటే చాలా ఖర్చవ్వుద్దీ.. అందుకే పైసలే తీసుకొంటున్నాం. త్వరగా పైసల్ దీస్తే మేం బోతాం" నిర్లక్ష్యంగా అన్నాడు ఆ గ్రూప్‌లో లీడర్‌లాగా కనబడుతున్నవాడు. పోనీ పైసలే కదా అని జేబులో నుండీ తీసి ఏదో రూపాయ బిళ్ల, రెండు రూపాయల బిళ్ల వేశాడు ఆ డబ్బాలో.

"ఏం బే మజాక్ జేస్తున్నావా" అంటూ దాదాపు కొట్టినంత పని చేశాడు ఆ గ్రూపులో మరొకడు.

"మీరే కదండీ పైసలు వేయమన్నారు. నా దగ్గర ఇరవై ఐదు పైసలు, యాభై పైసల నాణేలు లేవు. అందుకే ఈ నాణేలు వేశాను" ఏదో సర్దిచెప్పబోయాడు పద్మనాభం.

నిజానికి అతను హైద్రాబాద్ వచ్చి కొన్నేళ్లు అయినా ఇంక అతనికి అక్కడివారి మాటలు పూర్తిగా అర్థం కావు. కారణం అతను పనిచేసే బహుళ జాతి కంపెనీలో మాట్లాడేది ఇంగ్లీషే. ఇక ఇంటి దగ్గర పనులన్నీ అతని భార్యే చూసుకొంటుంది కనుక మాస్ జనాలతో అతనికి పెద్ద పరిచయం లేదు.

"నక్రాల్ చేస్తున్నావా.. ఒకటి, రెండు రూపాయలు కాదు వేలు వేయాలి" మరొకడు ముందుకు రాబోతుంటే ఆ రౌడీల లీడరే ఆపాడు "ఏహె.. సార్‌ని పరేషాన్ చేయకండ్రీ. సార్ ఇప్పుడు లోపటికెళ్లి పైసల్ తెస్తార్.. ఏం సార్" అంటూ వంకరగా నవ్వాడతను.

ఇక చేసేది లేక వారు అడిగింది ఇచ్చి వారిని పంపించి తలుపేసుకొని మరీ కూర్చున్నాడు పద్మనాభం. అంతటితో ఎవరు ఊరుకుంటారు. తలుపులు బాది మరీ బయటకి పిలిచారు ఆ తరువాత వచ్చిన వారు. వైట్ అండ్ వైట్ వేసుకొని, అధికార పార్టీ రంగులున్న కండువాలు వేసుకొని, ఆ పార్టీ జెండాలు పట్టుకొన్నవాళ్లు వచ్చి విరాళం ఇవ్వమని అడిగారు. ఈసారి ఎమ్మెల్యేనే స్వయంగా పర్యవేక్షిస్తున్నారనడంతో పోయి పోయి అధికార పార్టీతో పెట్టుకోవడం ఎందుకని సమర్పించుకొన్నాడు నిజానికి వాళ్లు అధికార పార్టీ వాళ్లు అవునో, కాదో కూడా అతనికి తెలీదు.

కాసేపటికి ప్రధాన ప్రతిపక్షం అంటూ మరొక గ్రూపు కూడా వచ్చింది. అందులోనూ అతను చూసిన మొహం ఒక్కటీ లేదు అయినా అతనికి వాళ్లు చెప్పింది వినక తప్పలేదు. తమ ట్రస్టు ద్వారా తాము నిజమైన సేవ చేస్తున్నామని, తమ నాయకుడు వరద ప్రాంతంలోనే కూర్చుని దగ్గరుండి మరీ సహాయ కార్యక్రమాలు జరిపిస్తున్నాడని, రాబోయే ఎన్నికల్లో ఈ అసెంబ్లీ సీటు తమ నాయకుడికే కన్ఫర్మ్ అయ్యిందని, అతను దగ్గరుండి చేసే ఈ కార్యక్రమంలో ప్రతీ పైసా అసలైన వరద బాధితులకే వెళుతుందని మరీ చెప్పి విరాళం పట్టుకుపోయారు. నిజానికి ఇక్కడ పద్మనాభం విరాళం ఇవ్వడానికి మరొక రాజకీయ కారణం ఉంది. ప్రస్తుతం అతను ఉండే నియోజకవర్గం ఎమ్మెల్యే అధికారపక్షానికి చెందిన అతని అన్న చనిపోవడంతో సానుభూతితో గెలిచాడక్కడ. నిజానికి ఆ సీటు ఎప్పుడూ ప్రధాన ప్రతిపక్షానిదే. ఈసారి పోయినా, వచ్చేసారి ఎలక్షన్‌లలో గెలిచేది ఆ ప్రతిపక్ష అభ్యర్థే అని అందరి అంచనా. పోయి, పోయి అతనితో పెట్టుకోవడం ఎందుకన్నదే ప్రస్తుతం పద్మనాభం నోరు కట్టేసుకొనేలా చేసింది.


ఆ తరువాత మరో గ్రూపు వచ్చారు. వారు ఏదైనా సేవా సంస్థ, రాజకీయ పార్టీనో అర్థం కాలేదు పద్మనాభానికి. తమ దగ్గర ప్రతి రూపాయకి లెక్క చూపిస్తామని, తమ వెబ్‌సైట్లో మీ వివరాలు అన్నీ ఉంచుతామని మీ ప్రతి ఒక్క రూపాయి, అసలైన వరద బాధితులకి చేర్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. అసలైన అంటే నకిలీ వరద బాధితులు కూడా ఉంటారా అని అడిగిన పద్మనాభాన్ని ఓ వింత మనిషిగా చూస్తూ "మీకు బొత్తిగా లోకజ్ఞానం లేనట్టుందే... ఎవరండీ నిజాయితీగా ఈ రోజుల్లో సాయం చేసేది.. మీరిచ్చేది ఎంతమందికి చేరుతుంది, అసలు ఎక్కడ దాకా వెళుతుంది" అంటూ గీతోపదేశంలా ఇందులో ఉండే అవినీతి, రాజకీయాలు ఏకరువు పెట్టడంతో అతని నిజాయితీకి మెచ్చి జేబులో ఉన్నది ఇచ్చేసి తరువాత గొల్లుమన్నాడు పద్మనాభం.

మరునాడు ఎవరో కొందరు యువకులు కొత్త రంగుల్లో ఉన్న కండువాలు వేసుకొని వచ్చారు. ఈసారి జాగ్రత్తగా హ్యాండిల్ చేయాలని "బాబూ నా దగ్గర ఇప్పుడు పెద్దగా డబ్బేం లేదు.. ఇప్పటికే చాలామంది వచ్చారు" అని ఏదో చెప్పబోయాడు.

అతని మాటలకు అడ్డొస్తూ "మీ డబ్బు ఎవరికి కావాలండీ.. మేము కొత్త పార్టీ నుండీ వస్తున్నాం.. మన లాంటి యువకులంతా సేవా కార్యక్రమాలలో పాల్పంచుకోవాలనీ అన్నగారి ఆదేశం అందుకే మన యువతనంతా తీసుకొని ఓ ర్యాలీ లా వెళుతున్నాం. ఇంతకీ మీ కారేదిక్కడ?" అంటూ సెల్లార్‌లో అతని కారును వెదకబోయారు వాళ్లు.

"నా కారెందుకు మధ్యలో..." అంటూండగానే "ఎందుకంటారేంటండీ.. ఆంధ్రా నుండీ 1500 కార్లు, సీడెడ్ నుండి 800 కార్లు ర్యాలీగా వెళ్లాయి. మన నైజాం మాత్రం దేంట్లోనూ తక్కువ తినలేదని చెబుదాం అందుకే మీరు కూడా పదండి మాతో మీ కార్లో.. ఓ వారం, పది రోజుల్లో తిరిగొచ్చేద్దాం...." ఆవేశంగా చెబుతోన్న అతని మాటలకు గుండెకాయ నోట్లో కొచ్చినంత పనైంది పద్మనాభానికి.

ముందు తన భయాన్ని బయట పెట్టకుండా "అసలు మీకు కార్లు ఎందుకు, ఈ ర్యాలీ ఎందుకు?" అని మాత్రం అడగగలిగాడు.




"ఎందుకేంటి సార్... మనమంతా ఆ వరద బాధితులకు అండగా ఉన్నామని వాళ్లకి నైతిక బలాన్ని ఇవ్వొద్దూ... పైగా దారి పొడుగునా వీళ్ల కోసం బట్టలు, వస్తువులు ఇలా ఏవైనా సేకరించి ఇవ్వాలంటే చేతిలో వాహనాలు ఉండాలిగా..." ఆమాత్రం తెలీదా అన్నట్లు తేలిగ్గా మాట్లాడాడు అక్కడకు వచ్చిన వాళ్లలో ఒకడు.

"బాబ్బాబు నీకు పుణ్యముంటుంది.. నన్నొదిలేయండి.. అన్ని రోజులు నేను రాలేను.. నాకు శలవుకూడా ఇవ్వరు.. అసలే ఉద్యోగాలు దొరకటం కష్టమవుతోన్న రోజులివి.. దయచేసి నన్నొదిలేయండి" అని బ్రతిమాలుకుంటే ఏ కళనున్నారో" సరే మీ ఇష్టం కానీ మీ బదులు మీ కారును పంపండి ఈసారికి" అని ఏదో ఫేవర్ చేసినట్లు మాట్లాడారు వాళ్లు. మరోసారి ఖంగుతినడం పద్మనాభం వంతైంది. అసలే అప్పు చేసి కొన్న కారు. అది కొన్నప్పటి నుండీ ఆర్థిక మాంద్యం దెబ్బతో పరిస్థితి మరింత క్లిష్టమైపోయింది. దాని అప్పు తీర్చడమే తప్ప దాని మీద ముచ్చటగా తిరిగిన రోజులూ లేవు పెద్దగా. దాన్ని వీళ్లకు ఇవ్వడమంటే ఆ కారుకు నీళ్లొదులుకోవడమే. అందుకే కాళ్లావేళ్లా పడి చివరకు ఎవరి దగ్గరో అప్పుచేసి కొంత డబ్బు వాళ్లకిచ్చి వదిలించుకున్నాడు.

"అసలే ఆర్థికమాంద్యం, ఉద్యోగ భద్రత లేదు, జీతాల్లో కోతలు, పెరిగిన ధరలు, వీటి మధ్యలో మొన్నటి వరకూ వినాయకచవితి చందాలు, దసరా మామూళ్లు, ఇప్పుడీ వరద విరాళాలు. ఇలా అయితే సామాన్య మానవుడు ఎలా బ్రతకాలిరా?" అంటూ ఆఫీ




# విభిన్నమైన పాత్ర

ఉత్తమ నటిగా నేషనల్ అవార్డు తెచ్చుకున్న ప్రియమణి అందాలు ఆరబోయడంలో ఎవరికీ తీసిపోదు. పెళ్లైన కొత్తలో, ద్రోణ చిత్రాల్లో కనువిందు చేసిన ఆమె అందాలకు బోనస్‌గా మరిన్ని అవకాశాలు క్యూ కట్టి మరీ వచ్చాయి. ఈమధ్య వచ్చిన 'ప్రవరాఖ్యుడు' చిత్రం ఘోరమైన అపజయాన్ని చవిచూసేసరికి ఆమె ఆశలన్నీ సాధ్యం, రావణ్ చిత్రాల మీదే పెట్టుకుంది. ముఖ్యంగా 'సాధ్యం' చిత్రంలో ధరించిన పాత్ర ఆమెకెంతో నచ్చిందట. ప్రియమణి దేన్ని చూసినా భయంతో కంపించిపోతూ ప్రేక్షకుల్ని భయపెడుతుందన్నమాట. చీటికీ మాటికీ భయపడే స్వభావం ఉన్న ఆ పాత్రలోకి ఆమె ఏ విధంగా పరకాయ ప్రవేశం చేసిందో, సినిమా రిలీజైతే గానీ మనకి తెలీదు!

సులో అతనికి మిత్రుడు, కొలీగ్ అయిన ప్రసాద్‌తో చెప్పుకొని గొల్లుమన్నాడు పద్మనాభం. నిజానికి పద్మనాభమేమి పిసినారి కాదు. అతనికి వరద బాధితులకు సహాయ పడటంలో చిత్తశుద్ధి ఉంది. కానీ ఈ వరద బాధితులను అడ్డం పెట్టుకొని చందాలు వసూలు చేసుకొని తమ పబ్బం గడుపుకొనేవారిని, వరదబాధితులకు పంపిణీ చేసిన సరుకులను తమ స్వార్థానికి వాడుకొనే వారిని, వాటిని అమ్ముకొని సొమ్ము చేసుకొనే వారిని, తాము నిజంగా సహాయ పడకుండా ఇతరులను సాయం చేయమని సూచించేవారిని, రాజకీయాలు చేసే వారిని ఇలాంటివారి నందరినీ చూసి చూసి ఇలా అయిపోయాడు. ఏదో ఒకరు, ఒకసారి, అదీ తన ఆర్థిక స్థోమతకు లోబడి అయితే అతను ఇంత బాధపడే వాడు కాదు కానీ అతని ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా అంతా ఇలా కట్టగట్టుకొని ముప్పేటా దాడి చేయడంతో ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నాడు.

గోటిచుట్టుపై రోకలిపోటులా ఆ రోజు ఆఫీసులో కంపెనీ యాజమాన్యం చేసిన మరో ప్రకటనతో మూర్ఛపోయి, కోమాలోకి వెళ్లినంత పని చేశాడు పద్మనాభం. ఇంతకీ ఆ ప్రకటన సారాంశం ఏంటంటే "ప్రతి సంవత్సరం దీపావళికి కంపెనీ ఇచ్చే బోనస్ డబ్బుని ఈ సారి కంపెనీ వరద సహాయానికి ఇవ్వాలని నిర్ణయించుకుంది"

స్పృహలోకి వచ్చాక మిత్రుడితో "పోనీలేరా ఈసారికి ఇలా సర్దుకుందాం...బాధపడకు" అంటూ ఓదార్చబోయాడు ప్రసాదు.




"ఏం పోనీయదంరా.. ఈ సంవత్సరం అటు జీతాలు పెంచకపోగా ఆర్థిక మాంద్యం అంటూ జీతాలు కోత పెట్టారు. పెరిగిన ధరలు, తప్పించుకోలేని ఖర్చుల మధ్య ఈ చందాలు, విరాళాలతో పర్సు ఖాళీ అయ్యింది. చివరికి అన్ని ఆశలూ ఈ దీపావళి బోనస్ మీద పెట్టుకుంటే చివరికి దానికి కూడా మంగళం పాడేశారు. నిజంగా మన కంపెనీకి వరద బాధితుల మీద ఉన్నది నిజమైన ప్రేమేనంటావా?" నీరసంగా తన ధర్మ సందేహాన్ని వ్యక్తపరిచాడు పద్మనాభం.

"నేను విన్నదాని ప్రకారం ఇదంతా సేవాకాదు పాడూ కాదు, ఇలా విరాళాలు, సేవా కార్యక్రమాలకి ఖర్చు చేసిన డబ్బుకి ఏవో ట్యాక్స్ బెనిఫిట్లు ఉంటాయిట. దాని కోసం మన కంపెనీ ఎత్తుగడ ఇది. నిజానికి మనకు బోనస్ ఇస్తే ఖర్చయ్యేదానితో పోలిస్తే వీళ్లు విరాళం కింద ఇచ్చేది తక్కువే. పైగా టాక్స్ బెనిఫిట్లు. ఇక పెద్ద దాతగా మన కంపెనీకి వచ్చే పేరు ఎటూ చెపక్కర్లేదు. దాంతో వాళ్ల బ్రాండ్ వాల్యూ కూడా బానే పెరుగుతుంది. మధ్యలో మనలాంటి వాళ్లమే నలిగేది. ఎవడైనా ఎదురు తిరిగి రిజైన్ చేసినా, తమ కంపెనీకి పెరిగిన ఇమేజ్ ప్రకారం చేరడానికి ఎందరో ఉంటారు. ఇక ఈ విరాళం గురించి అడిగి నలుగురిలో తమకు సేవాభావం లేదని ఎవరు చాటాలనుకొంటాడు? సరిగ్గా మనిషికుండే ఈ బలహీనత మీదే అంతా దెబ్బకొట్టేదీ" అంటూ గీతోపదేశం చేసే శ్రీకృష్ణుడిలా పోజ్ పెట్టాడు ప్రసాద్.

ఈ 'వరద బాదుడును' చూశాక ఇంతకీ వరద బాధితులు ఆ వరద వచ్చిన జిల్లాలో ఉన్నవారేనా లేక ఎక్కడెక్కడో ఉండే తన లాంటి మధ్యతరగతి జీవులు కూడానా అన్న అనుమానంలో పడిపోయాడు పాపం పద్మనాభం.

## టీనేజ్ బ్యూటీ

**కొత్త** బంగారులోకం, రైడ్ చిత్రాల్లో విభిన్నమైన తన నటన ప్రదర్శించి మంచి మార్కులు కొట్టేసిన అందాల టీనేజ్ తార శ్వేతాబసుప్రసాద్‌కి పాత్రలను ఎంపిక చేసుకోవడంలో మంచి టేస్టు ఉన్నట్టుంది. అందుకే, సినిమా సినిమాకీ మార్పు కనిపించేలా డిఫరెంట్ రోల్స్‌నే ఎన్నిక చేసుకుంటోంది. తాజాగా నటిస్తున్న 'కాస్కో'లో ఆమెది కాలేజి స్టూడెంట్ పాత్ర. 'కొత్త బంగారులోకం'లాగే ఈ చిత్రం కూడా తనకి మంచి పేరు తెస్తుందని ఎదురుచూస్తున్న శ్వేతాబసుప్రసాద్‌ని ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో?

